# అర్హతే...!

ఎ.సువర్ణ

గుడి చుట్టూ ప్రదక్షణలు పూర్తిచేసిన సుబ్బారావు తలపైకెత్తి ఆలయ గోపురాన్ని చూశాడు. ఆకాశాన్నంటుతున్న శిఖరం. ఆ శిఖరాన్ని తాకుతూ వెడుతున్న తెల్లటి మేఘసమూహాలు. ఇవి స్ఫూర్తిగా మా నివాస స్థలాలన్న హక్కుతో ఆలయ శిఖరం సందులుగా కనపడే మేడ గదులలో రెక్కలు విదల్చుకుంటున్న పావురాయిలు. "మేమే ఈ గోపురాన్ని మోస్తున్నామన్నట్లు చెప్పకుండా చెప్తున్నట్లుగా కనపడే శిల్పసంపద.

"హే పరంధామా నీకివే నా కోటి కోటి నమస్కారములు...!" అని స్పందించి దేమునికి నమస్కరించి సుబ్బారావు గుడిముందు కొస్తున్నాడు.

"అయ్యా... అమ్మో... నాన్నా కొట్టద్దు...!" అనడం వినిపంచినవైపు చూశాడు సుబ్బారావు. ఆ చూసిన వైపు...? చిన్న కుర్రాడు వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. వాడి వీపుమీద బట్టలుతుకుతున్న చప్పుడు 'ధమ్... దమ్...' అని వినిపించినయ్యి.

గుళ్ళో పురోహితుడు నాగలింగం పూల చెట్టు దగ్గరగా నిలబడి కొడుకు వీపుమీద కొడుతున్నాడు. అది చూసిన సుబ్బారావు కాస్త కోపంగా "అయ్యయ్యో...! ఇదేమిటండీ పూజారిగారూ ఏమిటిది? పిల్లాడినిలా ఎందుకు కొడుతున్నారు?" అని అడిగాడు.

తండ్రిని విడిపించుకు సుబ్బారావుని కావటేసుకున్నాడు కుర్రాడు.

"ఎందజీకు పసిపిల్లాడినిలా పట్టుకు కొడుతున్నారో చెప్పండి స్వామీ?"

"వీడా పసివాడు?" తను వాడిజూని కొట్టిన కారణం చెప్పాడు పూజారి.

"దొరగారు పిక్నిక్‌కు వెళ్ళాలిట... అదీ ఎక్కడికో తెలుసునా సుబ్బారావు గారూ...? ఉదక మండలానికి... అయిదు వందల రూపాయలు ఇమ్మంటున్నాడు. నేనంత డబ్బు ఎక్కడనుంచి తేను? చెపితే అర్థం చేసుకోడు... అందుకే నాలుగు తగిలించాను. దెబ్బకు దెయ్యం దిగి వస్తుందంటారుగా?" అని తండ్రి పూర్తి చెయ్యగానే కొడుకు అందున్నాడు.

"అది కాదు బాబాయ్. నేను బాటనీ చదువుతున్నాను. క్లాసులో బాటనీలోనాదే ఫస్టు మార్కు. వృక్ష శాస్త్రం ఇంకా బాగా అధ్యయనం చేసి స్కాలర్‌షిప్ సంపాదించాలనుకుంటున్నాను.

బొటానికల్ గార్డెన్సు వున్న ఉదకమండలం వెడితే అక్కడి మొక్కలను పరిశీలించి కొత్త విషయాలు తెలుసుకోవచ్చున్నదే నా ఆశ. స్కూలు నుంచి ఎడ్యుకేషన్ టూఉర్ తీసుకెడుతున్నారు. అమ్మ వంద, నాయినమ్మ వంద మామయ్య వంద అని ఇచ్చారు. మూడొందలున్నయ్యి రెండొందలు నాన్నని ఇయ్యమని అడిగాను. ఇవ్వకుండా పైగా నన్ను కొడుతున్నాడు బాబాయ్..." ఏడుస్తూ చెప్పాడు.

"ఏడో తరగతిలో ఏమిట్రా పెద్ద పరిశోధన? ఊరికే ఊళ్ళు తిరిగి రావడానికి అనవసర ఖర్చులకు డబ్బు ఖర్చు చెయ్యగలిగినంత వున్నవాడు కాదురా మీ నాన్న... అడ్డగాడిదా... మాటలతో చెప్తే విన్నావా పెట్టావా? అందుకే నాలుగు తగిలించాను...!" అని కొడుకుని మళ్ళీ కొట్టాలని సుబ్బారావు నుంచి లాక్కోవాలని ప్రయత్నించిన పూజారిని వారించాడు సుబ్బారావు.

తన చొక్కా జేబులోంచి అయిదు వందల రూపాయిల నోటు తీసి కుర్రాడి చొక్కా జేబులో పెట్టాడు.

"నువ్వు చెప్పేది నేను నమ్ముతున్నాను బాబూ... బొటనీలో పరిశోధనలు చేసి బాగా వృద్ధిలోకి రానాయినా...!" అని సుబ్బారావు చెప్పగానే పసివాని కళ్ళు మెరుపుతో ప్రకాశవంతం అయినయ్యి... గబుక్కున వంగి ఆయన పాదాలకు నమస్కరించాడు. పాలపిట్టలా తుర్రున పరిగెట్టాడు.

"చూశారా పూజారి గారూ... మీ అబ్బాయి ఎంత చలాకీగా వున్నాడో... వాడి ఆశలను తుంచకండి. మొక్కలా ఎదిగి వృక్షం అయ్యేందుకు అవకాశం ఇయ్యండి...!" అని గుడి బయటకి బయలు దేరాడు సుబ్బారావు.

గుడి బయటకు బయలుదేరిన సుబ్బారావునే ఆశ్చర్యంగా చూస్తున్నారు పూజారి.

ఇంటికెడుతున్న దారిలో కూరగాయల వ్యాపారం చేస్తున్న పొన్నమ్మ సుబ్బారావుని చూస్తూనే లుచి వచ్చి "అయ్యా అవిశ కూర కావాలన్నారుగా... ఇదిగో తీసుకొచ్చాను. పట్టుకెళ్ళండి దొరా...!' అని అవిశ కూర కట్ట ఆయన కందించింది పొన్నమ్మ.

అది తీసుకువెడుతున్న సుబ్బారావుకు ఆమె ఎవరితోనో... "పాపం ఆయన కొడుకు అంటే అపరిమిత మైన ప్రేమ... కొడుకుమీదే ప్రాణాలు పెట్టుకు బతుకు తున్నాడు" అనడం వినిపించింది.

ఆయన పెదవులమీద చిరునవ్వు చిందింది. "కొడుక్కు నోరంతా పూచిందని అవసకూర వండి పెడితే తగ్గుతుందని రోజూ అవిసె కూర కొనుక్కొని వెడు తున్నారు. ఆ కొడుకు అదృష్టవంతుడు ఇలాంటి తండ్రి కడుపున పుట్టడానికి పుణ్యాం చేసుకుండాలి...!"

పుణ్యా చేసుకున్నదెవరు...? నేను! అలాంటి కుమారుడు నా కడుపున పుట్టడం నా అదృష్టం అనే అంటాను. ఏం తపస్సు చేసిందో యశోద...? అని గోపికలు పాడినట్లు హేమంత్ నాకు కుమారుడై పుట్టడానికి నేనెంత తపస్సు చేశానో...?

"ఓహో...! సుబ్బారావు గారా గుడికెళ్ళి వస్తున్నారా...? అన్న మాట వినపడి తలపైకెత్తి చూసిన సుబ్బారావుకు జోగయ్య పంతులు ఓ దుకాణంలోంచి హారతి పళ్ళెంతో బయటకు రావడం చూశాడు.

"ఆ... అవునండీ పంతులు గారూ... పొద్దున్నే తొంద రగా మెలకువ వచ్చేసింది. అదీకాక హేమంత్ ఈరోజు స్పెషల్ ప్రజంటేషన్ వుంది. తొందరగా వెళ్ళా

లండీ నాన్నా అని చెప్పాడు. అందుకే...! అది సరే! నీ దగ్గెలా వుంది ప్పుడు...? తగ్గిందా...?''

''లేదయ్యా. నాలుగు రోజులు వేణ్ణీళ్ళు తాగితే తగ్గుతుంది... కాచిచ్చేదెవరు...? అది సరేకానీ, నువ్వెందుకిలా చేశావు...?''

''ఏం చేశాను....''

''హేమంత్‌ని వేస్ట్ చేస్తున్నావే... అదే అంటున్నాను''

''వేస్టా... ఏమిటోయ్ పంతులూ నీవూటలు మర్మంగా వున్నయ్యే... నేనేం వృధా చేశాను హేమంత్‌ని...?''

''నువ్వు చేసేదే మర్మం... ఐఐటిలో చదివి ఫస్టు క్లాసులో పాసయ్యాడు. స్కాలర్ షిప్‌లో రీసెర్చ్ చేశాడు. మైక్రోబయాలజీలో నెంబర్‌వన్ స్థానంలో వున్నాడు. మనదేశంలోనే వుంచేసి అతని ఉజ్వల భవిష్యత్తునే పాడు చేస్తున్నావ్ అని మా అబ్బాయి అన్నాడు. మీవాడు అమెరికాలో డాలర్ డాలర్‌గా సంపాదించవలసినవాడు.

ప్రేమ వాత్సల్యాలతో నీకొడుకు కాళ్ళనే కట్టేశావు. అమెరికాలో ఎంతగానో పేరు ప్రఖ్యాతులతో మోగవలసిన వానిని రెక్కలు తెగిన పక్షిలా వున్నచోటనే వుండాల్సినట్లు చేశావు. నీప్రేమ అనే ఆయుధంతో నీ కొడుకు అందమైన భవిష్యత్తునే నరికేశావు...!'' అని జోగయ్య కాస్త కోపంగానే అన్నాడు.

ఆయన మాటలకు సుబ్బారావు తెల్లబోయాడు. ఆయన దేహం వణికింది. ఒంటికి పట్టిన చెమటకు ఆయన శరీరానికి రాసుకున్న విభూతి తడిసి కిందికి కారింది.

''నువ్వనేదేమిటి...?'' తన తడబాటుని లోపలే నిగ్రహించుకుని జోగయ్యను అడిగాడు సుబ్బారావు.

''నేనా...? నేనా నా కొడుకు భవిష్యత్తుని పాడు చేస్తున్నాను... ప్రతీక్షణం వాడి బంగారు భవిష్యత్తునే కోరుకునే నేను... పాడు చేస్తానా...?''

ఇప్పుడుఎండ చురుక్కుమంటున్నది. వీధులలో జనసంచారం ఎక్కువైంది.

''అదే... ఆ నీ ప్రేమ వాత్సల్యాల గురించే అంటున్నాను...! ప్రేమ... ప్రేమ అనే పాశంతో మీవాడి కాళ్ళు కట్టేశావనే అంటున్నాను. నీ స్వార్థపరత్వంతో హేమంత్ రెక్కలను కోసేశావు ఎగిరి వెళ్ళలేకుండా అనే నేననేది...''

''అయ్యో... జోగయ్య గారూ అలా కాదు... కానే కాదు...!'' ఆయన మాటలు బలహీనంగా ధ్వనించినయ్యి.

''ఒక స్టేజీ వచ్చాక మన పిల్లల భవిష్యత్తుని దూరంగా నిల్చుని ఆలయ శిఖరాన్ని చూస్తున్నట్లుగా వాళ్ళ ఎదుగుదలను చూడాలి... దారం కట్టిన బెలూన్ దారం చేతిలోనే పట్టుకునుంటే బెలూన్ పైకి ఎగరలేదు. దారాన్ని వదిలెయ్యాలి... అప్పుడే అది స్వేచ్ఛగా ఆకాశంలోకి ఎగరగలుతుంది. ఆకాశంలోకి ఎగిరి అన్ని దిశలవైపు పయనిస్తుంది. నువ్వే ఓ లెక్కల మాష్టారివి. నీకు నేను కూడికలు తీసివేతలు చెప్పేటంతటి వాడిని కాను పంతులూ. బాగా లోచించి మీ అబ్బాయికి స్వేచ్ఛనియ్యి...!'' అని సుబ్బారావు మాష్టారికి బోధ చేసి జోగయ్య విసవిసా రోడ్డుమీద నడుస్తూ వెళ్ళిపోయాడు.

సైకిళ్ళ బెల్లులు చప్పుళ్ళతోనూ, బైకుల ఉరుముల చప్పుళ్ళతోనూ బజారు వీధులు మారుమోగుతున్నయ్యి. ప్రశాంతత చెదిరిపోయింది. నం తమ తమ భుక్తికోసం

## నానీలు

ఎన్నికల్లో
పోటీకై ఉద్యమిద్దాం!
ఓడామా?
ఉద్యోగం చేసుకుందాం!!

సంస్కరణలు
మంచివే!
సంస్కరణోత్సాహమే
కొంప ముంచింది!?

ఈసారి ప్రభుత్వరంగాన్ని
తెగనమ్మొచ్చి!
అడిగేవాళ్ళు
లేరుగా!?

ఇవాళ
ఉప్పుచేప ఉంది!
లేంది,
పప్పుచారే!?

ఎక్కడ చూడు
ఇళ్ళు! ఇళ్ళు!! ఇళ్ళు!!!
అక్కడక్కడా
పొలాలు!!

వానదారాలు
ఎంతకీ తెగడంలేదు!
కుండల్లో
చీకటి!?

చెరువుల్లో
ఇళ్ళు!
ఫలితంగా
ఇళ్ళల్లో చెరువులు!?

'తాజ్'లో ఒక భోజనం
ఎనిమిదివేలు!
పట్టెడన్నం
ఎంతో?

ప్రతి'సారీ'
ఓడిపోతున్నవి?
సిరాచుక్కలూ!
చూపుడు వ్రేళ్ళూ!?

చూపుడు వ్రేలంటే
ఒక దిశానిర్దేశం!
రాజ్యాంగ బద్ధంగా సాగే
ఒక దేశం!?

వేయికన్నా
పెద్దనోటు
అదొక్కటే,
ప్రామిసరీ నోటు!?

పాత జీతాలతోనే
నెట్టుకొస్తున్నాం?
క్రొత్త క్రొత్త
వ్యాధుల్నీ!?

లకుమ

వృత్తులను ఆరంభించేందుకు పరుగులు తీస్తున్నారు. పాదాలకు చక్రాలు కట్టుకుని.

"ఏమిటి నాన్నా ఇంత ఆలస్యం. రెండు మూడు రోజుల నుంచీ మీ ఒంట్లో బాగుండలేదు కూడా. బాగా ఆయాసపడుతున్నారు కూడా!" అని తండ్రిని చూడగానే కొడుకు పరిగెత్తుకొచ్చి ఆయన చేతిలోని అవిసెకూర కట్టను తన చేతిలోకి తీసుకున్నాడు.

"నాన్నా బియ్యం పప్పు కుక్కర్లో పెట్టాను. ఇవ్వాళ తేలికగా వంట నేను చేస్తాను...!" అని హేమంత్ తండ్రి తెచ్చిన అవిస కూరకటట విప్పి విదిలించి కడిగి తరిగాడు.

మనసులో ఆందోళనపడుతూ సుబ్బారావు పెరట్లో కెళ్ళి కాళ్ళు కడుక్కొచ్చి హాలులో సోఫాలో కూర్చున్నాడు. తన ముందున్న టీపాయ్‌మీద కొత్త పత్రిక 'టైమ్' అన్న పేరు ధగధగా మెరుస్తూ కనిపించింది. అమెరికా నుంచి వచ్చే పత్రిక. హేమంత్‌కుఎంతో ఇష్టమైన పత్రిక. ఎంతో ఉత్సాహంతో చదువుతాడు.

జోగయ్య అన్నమాటలలోని కారం ఇంకా ఆయన గొంతులోనే వుండి మండుతున్నయ్యి. ఓ గ్లాసుడు మంచినీళ్ళు తాగి చల్లపరుచుకున్న ఆయనకు టీవీలో ఓ ఛానల్‌లోని కార్యక్రమాలు కనిపించినయ్యి. అది సీఎన్ఎన్ అమెరికా ఛానల్. కొడుకు అవిసెకూర కత్తి పీటతో తరుగుతూ ఆ కార్యక్రమాలను చూడడం చూశాడు. ఆయన మనస్సాక్షి ఆయనను ప్రశ్నించింది.

'నేను పొరపాటు చేశానా...? వాడిని అణిచేశానా...? ప్రపంచ సముద్రాలన్నీంటా ఈదిరావలసిన బంగారు చేపను బిందె నీళ్ళలో బంధించి వుంచానా...?'

"ఒరేయ్ అబ్బాయ్..." అని మెల్లగా పిల్చి... "ఏదో ప్రజంటేషనన్నావే తొందరగా వెళ్ళాలన్నావు కూడా...?"

"ఆ... అవును నాన్నా... వ్యవసాయ శాస్త్రజ్ఞులు, వ్యవసాయులు, పరిశోధనా విద్యార్థులు, మొత్తం అంతా నూరుకుపైమందికి పైగా పాల్గొనబోతున్నా. అరటిమీద మాట్లాడాలి. ముఖ్యంగా మనరైతులు వ్యవసాయానికి, అమెరికాలోని వ్యవసాయానికి వున్న తేడాలు గురించి..."

"అమెరికానా...?"

"ఆ... అవును నాన్నా!"

"నిజంగానే అమెరికా వాసులు అదృష్టవంతులు నాన్నా భూమి ఆకాశాన్నే చూస్తూ కూర్చోక్కరలేదు. అక్కడ వ్యవసాయానికని భావి పంపుసెట్లు లేని వ్యవసాయ భూవములెన్నో...! ఎందుకనో తెలుసునా నాన్నా...? అక్కడ తొలకరి వానలంటూ వుండవు. అక్కడ కురిసే వానలకు అనుకూలంగా పంటలు పండించి సుఖంగాను సౌకర్యంగానూ జీవిస్తున్నారు. మనదేశం పరితాపదేశం... వానలు కురవక మోసం చెయ్యడంవల్ల..." అని కొడుకు చెప్పడాన్నే తండ్రి ఆశ్చర్యంగా వింటూ కొడుకుని అద్భుతంగా చూస్తున్నాడు.

"ఏమిటి నాన్నా కొత్తగా చూస్తున్నారు...? బోరు కొట్టిస్తున్నానా...?" అన్న హేమంత్ గబగబా లేచి వంటింట్లో కెళ్ళి ఫ్లాస్కులోంచి కాఫీ కప్పులో పోసుకొచ్చి తండ్రికిచ్చాడు"

"హేమంతూ నీకు అమెరికా దేశం అంటే ఇష్టమా...?"

అడిగిన తండ్రిని చిరునవ్వుతో చూస్తూ... "తప్పకుండా బాగా...!"

"ఏం? ఎందుచేత?" తండ్రి అడిగాడు.

"కొన్ని విషయాలలో అమెరికా అంటే చాలా ఇష్టం మంచి సారవంతమైన భూమి. మానవజీవితాలకిచ్చే విలువ నాగరిక జీవితం... పరిశుభ్రమైన పరిసరాలు, వాతావరణం ప్రకృతి సౌందర్యం! అలా ఇష్టమైన వాటితోపాటు అయిష్టమైనవి కొన్ని వున్నయ్యి... ఆ... అయినా నాకు తెలీక అడుగుతున్నాను. ఇప్పుడెందుకడుతున్నారు నాన్నా...?

"నేను పొరపాటు చేశారా...?

## అమ్మ మనసు

అమ్మతనం అనేది అనిర్వచనీయమైన కానుక
విలువ కట్టలేనిది, అందరికి దొరకనిది
బిడ్డ సుఖంకోసం, జీవితాన్ని దారపోసి
దిశదిశలా వారి యశస్సు, ఎదిగేలా చేస్తుంది!
అరమరికలు లేని అనుబంధాల సారాంశం
అవధులులేని, ఆప్యాయతల తోరణం
అభివ్యక్తం చేయలేని, ఆదరణల పాశం
అనుభవించేవారికే, తెలుస్తుంది సారం!
సమాజంలో అందరూ, తన ఇద్దలనే పొగడాలని
సర్వుల సమక్షంలో, సంతోషంగా ఎదగాలని
అందనంత ఎత్తులో, ఎదిగి నిల్వాలని
అనుక్షణం తపియించే, తరుణీమణి అమ్మ!
నాన్నను నడిపించేది, సంసారం సాకేది
ఇంటికి వెలుగుగా మారి, ఈతి బాధలు తీర్చేది
కన్నపేగు బంధాలను, కడవరకూ కాపాడేది
అనువునిచ్చి తపన పెంచే తత్వజ్ఞాని అమ్మ!
అమ్మను మించిన దైవం ఇలను లేదుగా
ధరణిలో ఎదురుగ నడయాడేటి వజ్రం ఆమెయే కదా
ఇలలో ఈశ్వరుని అంశ అమ్మ, ఇదియే సత్యం,
అందుకే సదా స్మరించు అమ్మను! నిత్యం స్మరామి!!

టి.సాంబశివరావు

## అమృతం

జననం...
ప్రేమని పొందుతూ పసితనం
ప్రేమిస్తూ యవ్వనం
ప్రేమని పంచుతూ వార్ధక్యం
తోడుకోసం... తనింకొకరికి నీడనిస్తూ
నీడకోసం ఆశిస్తూ...
ఆశించనంటూ... ఆశించలేదంటూ...
ఆత్మవంచన
అవసరాల్ని...
అనురాగాలు, ఆప్యాయతలు అంటూ సంబంధ
బాంధవ్యాల మధ్య సంఘర్షణ
ద్వైతం, అద్వైతం
వెలుగుకోసం చీకట్లో అన్వేషణ
శూన్యం నుంచి శూన్యంలోకి
ఓ జీవితకాలపు ప్రయాణం
స్మశానం గమ్యస్థానం
గమ్యం... మరణం

అనిల్ కుమార్ సోమయాజుల

''పొరపాటా...? ఏమిటది నాన్నా..?'' అడిగాడు కొడుకు తండ్రిని.

''నీకు ఎన్ని అవకాశాలు వచ్చినయ్యి...? గోల్డు మెడలిస్టులా పొవగానే అనేక అమెరికన్ విశ్వవిద్యాలయాల నుంచి నిన్ను రీసెర్చికి ఆహ్వానాలు పలికినయ్యి. భారత దేశంకంటే ఆ దేశంలో ఏం గొప్పవున్నదని అడిగాను. అంతే...! నన్ను కాదని నువ్వేమీ చెయ్యలేదు. నీ ఆశను నిరాశ చేశానురా హేమంతూ!'' అన్న ఆయన మాటలలో వేదన ధ్వనించింది.

''ఇదిగో చూడండి నాన్నా...!'' అని హేమంత్ టైము పత్రిక అడుగునున్న ఓ కవరు తీసి తండ్రి కందించాడు.

''నాన్నా ఇవ్వాళ కూడా అమెరికా నుంచి ఓ ఆఫర్ వచ్చింది. నాకు వెళ్ళేందుకు ఇష్టంలేదు నాన్నా. ఇక్కడ లేనిదేదీ మరెక్కడా లేదు నాన్నా. ఇక్కడ చెయ్యాల్సిందే బోలెడంత వుంది. ఆశ నిరాశ చేశానంటూ మీరేం బాధ పడొద్దు. దిగులుపెట్టుకోకండి. నాన్నా ఐయామ్ హేపీ...!' అనేసి హేమంత్ అక్కడ నుంచి లేచి పెరట్లోకెళ్ళాడు.

సుబ్బారావు ఆ గదినంతా నాలుగు పక్కలకు తలతిప్పి తిప్పి చూశాడు. అక్కడంతా కోటి కోటిగా డాలర్లు ప్రత్యక్షమైనయ్యి. భ్రమించి పోయాడు.

నీళ్ళలోంచి నేలమీద పడిన చేపపిల్లలా ఆయన మనసు గిలగిలా కొట్టుకుంది. నేనెలాంటి పాపిని...? నాకేం హక్కుంది. ఒకరి నిచ్చెనను లాక్కునేందుకు? ఎంత కన్నకొడుకే అయినప్పటికీ వాడొక వ్యక్తిత్వం వున్న మనిషేగా...? తనకంటూకొన్ని ఆశయాలు ఆశలు, కోరికలు వుంటయ్యి... నా చిన్నమనసులో వాడిని బంధించి చుట్టూ ముళ్ళ కంచె వేశానే... జోగయ్య అన్నట్లు ప్రేమ పాశాలతో వాడి శక్తిసామర్థ్యాలను కట్టిపడే శాను. కోట్ల సామర్థ్యంవున్న వాడిని వేలలోనే బంధిం చేశానా...? అయ్యో...! ఇది సర్వాధికారం, నిరంకుశత్వం. తండ్రిననే అధికారంతో వాడి ఆశలను అణిచేసిన నయవంచకుడిని. నాలాగానే వాడు ఆలోచించాలనే స్వార్థ పరత్వంతో ఆజ్ఞాపించిన అహంభావం.

సుబ్బారావు తనలోనే ఆలోచనా అగ్నిని రగుల్చుకుని అందులో కాలి బూడిదవుతున్నాడు.

తెల్లవారింది. హేమంత్‌కు ఏదో తేడా వచ్చినట్లని పించింది. ఏదో తన వీపుమీద చరిచినట్లనిపించది.

''నాన్నా...!'' అని హేమంత్ గట్టిగా పిల్చినా తండ్రి పలకలేదు. టీపాయ్‌మీద నాలుగుగా మడిచిపెట్టిన కాగితం గాలికి రెపరెపలాడుతోంది. అది చూసి హేమంత్ గాబరాగా ఆ కాగితాన్ని విప్పి చదివాడు.

''నా ప్రాణసమానుడవైన కుమారుడు హేమంతుకు వ్రాయునది. తండ్రి అనే ఉన్నతమైన స్థానానికి నేను అర్హు డిని కాను. కానే కాను... ముమ్మారుగానూ కాను. తన కంటే పొడుగ్గా ఎదిగిన కొడుకుని తలపైకెత్తి చూడగలిగిన తండ్రే నిజమైన తండ్రి... నేనలా నడచుకోలేదే! హేమంతూ నేను తప్పు చేశానురా... నీ విదేశీ అవకాశానికి వచ్చిన ఉత్తరం అదే ఆఫర్‌నా కళ్ళను తెరిపించిందిరా...! నా పొరపాటుని సరిదిద్దుకునే అవకాశం వచ్చిందిరా...! సమయం కోసం చూస్తూ ఆగకూడదు...!

నా అపూర్వమైన కుమారా ఈ అవకాశాన్ని చేజార నియ్యకు. నేను నా హృదయపూర్వకంగా చెప్తున్నాను. వెళ్ళు... వెళ్ళి నీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకో...!

నేను బయలుదేరుతున్నాను. నేను ఆత్మహత్య మాత్రం చేసుకోను. నా ప్రియపుత్రుని ఏకాకిగా చేసి నేను ప్రాణాలను తీసుకోను. అదేసమయంలో నీ ఉజ్వలమైన భవిష్యత్తుకు అడ్డుపడను.

నాతో నిరంతరంగా వున్న షుగరు, బి.పిని ఎలా కంట్రోల్‌లో పెట్టుకోవాలో నాకు బాగా తెలుసును. మీ అమూల్యమైన అమ్మమీద ఒట్టు...! నువ్వు సకల సౌభాగ్యా లతో అమోగంగా వెలిగిపోవాలని నిన్ను నా హృదయ పూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

నీకోసమనే జీవించే మీ

నాన్న...

తండ్రి ఉత్తరం చదివిన హేమంతు నిల్చోలేక పోయాడు. అక్కడున్న కుర్చీలో కూలపడిపోయాడు.

అతిఅందమైన కొండలోయ ప్రాంతం. అతి ప్రశాంత తకు మారు పేరు. కోవెలా, మఠమా? ధ్యానమండపమా? ఆధ్యాత్మిక నిలయమా? అని ఏమైనా చెప్పవచ్చును. అలాంటి ప్రకృతి అందాలకు మెరుగుపెట్టినట్లుగా మానవ నిర్మిత అందమైన అందమైన భవనం... అతి తక్కువ జనం.

అవసరమైనంత వరకేమాటలు... అతి తేలికైన ఆహారం. పరిశుద్ధమైన గాలి. కొండల కౌగిళ్ళలో గదులు... శుభ్రమైన చాపలు, దుప్పట్లు ఎప్పుడూ సదా సర్వకాలాలోనూ అతిమెల్లగా ఉచ్చరిస్తూ వినపడే 'ఓమ్' ఉచ్చరింపు.

సుబ్బారావు గదిలోంచి బయటకొచ్చాడు. కొత్త వాతావరణం. అందమైన బతుకుని అలవరుచుకోవాలి. ఇదే బతుకు ఎల్లప్పుడూ జీవితం ఒకే దారిలో పయ నించదు. రానని మొండికెత్తే మనసుని బుజ్జగించాలి. అదో పెద్ద సమస్య.

హైదరాబాదుని అని మరిచిపోవాలి. ఆ ప్రాంతా న్నుంచి బయటపడాలి ముందు. తరువాత హేమంతు నుంచి... అన్న ఆలోచనల నుంచి తేరుకునే వేళకు తనముందు నీడ కనపడింది. తలపైకెత్తాడు. తన ఆరడు గుల విగ్రహాన్ని ద్వారాబంధానికి ఆన్చి నిలబడి ఆయననే

## 'మంచి' చాలా మంచిది

మంచి మాట
మంత్రంతో సమానం
మంచి పని
పూజతో సమానం
మంచి మనిషి
దైవంతో సమానం
మంచి పశువు
మంచి మనిషితో సమానం
మంచి మనసు
దేవాలయంతో సమానం
మంచి ఊరు స్వర్గానికి సమానం
మంచి నీరు (నేడు)
అమృతంతో సమానం
మంచి గాలి ప్రాణవాయువుతో సమానం
మంచి ఆరోగ్యం
మంచి ఆదాయంతో సమానం
మంచి ఆలోచన మంచి అభివృద్ధితో
సమానం
మంచి ఇరుగుపొరుగు
మన పరివారంతో సమానం
మంచి ప్రభువు ప్రజలకు
తల్లిదండ్రులతో సమానం
మంచి విద్యార్థి మంచి గురువుతో
సమానం
ఈలోకంలో మంచికి మించి
మరేదీకాదు సమానం
మంచి అన్నది దైవం
మనిషికి ఇచ్చిన
ఓ మంచి బహుమానం

బియంపి.సింగ్

చూస్తున్నాడు. చేతులుకట్టుకు చిరునవ్వు నవ్వాడు.

''ఎలా వున్నారు నాన్నా...?'' శాంతంగా అడిగాడు.

ఆయన అతన్నే చూస్తున్నాడు మౌనంగా... మాటలన్నీ ఏమైనయ్యి...? ఎందుకిలా గొంతు పూడుకు పోయింది.

''నేను బాగుండలేదు నాన్నా క్షణం కిందటిదాకా...! ఇదిగో ఇప్పు... మిమ్మల్ని చూశాక ప్రాణాలు తిరిగి వచ్చినయ్యి''

''హే... మం...తూ...!'' పిల్చాడు తడబడుతూ.

''నాన్నా మీరు నన్ను మాత్రమే పెంచలేదు నాన్నా... మీరు చూపించిన అరవిందులవారు, వివేకానందుడు, ఆదిశంకరలుఉ రామకృష్ణ పరమహంస నన్ను పెంచిన మహాత్ములు నాన్నా.

పొందడానికి, పోగొట్టుకోవడానికి కూడా సిద్దంగా వుండాలని మీరు బోధించిన బోధనలు నా మనసులో వున్నయ్యి. కొన్ని కోట్ల కోసం వున్నవి పోగొట్టుకోవడం నాకిష్టం లేదు నాన్నా... ఈ దేశానికే, నన్ను కన్న ఈ భూమాత కోసమే నా శక్తిని ఉపయోగిస్తాను నాన్నా... నా దేశాన్ని ముందు సరిచేస్తాను.

మన దేశంలోనే నేను చెయ్యవలసినవి ఎన్నో వున్నయ్యి. స్వార్థపరత్వంతో చదువుకున్నవారు మేధావులు దేశం వదిలి వెళ్ళడం వలననే దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా దేశస్థితి పరిపూర్ణంగా మెరుగుపడలేదు. పరిశుభ్రతలేదు. ఆరోగ్యంలేదు. దరిద్రం తాండవమాడుతున్నది. పరిపూర్ణ అక్షరాశ్యతలేదు. చాలామందికి ప్రపంచ జ్ఞానం శూన్యం, ఆలోచనా శక్తి శూన్యమే...! వ్యవసాయ పద్ధతులు తెలియవు.

ఇంతకాలంగా జరిగే ఈ పొరపాట్లను చక్కబెట్టే వారెవరు. ఈతరానికి చెందిన మాబోటి చదువుకున్నవారు మేధావులేగా...?

''ఈ మనుష్యసముదాయాన్ని హృదయపూర్వకంగా ప్రేమించిన ఐఐటి విద్యార్థులే ముందుకొచ్చి మాటిస్తున్నాము... అన్నీ ఇక్కడే... ఇక్కడే... ఇక్కడే వున్నాయండీ నాన్నగారూ...'' అని ఉద్రేకపూరితంగా అన్న హేమంత్ మెల్లగా తండ్రి సమీపంగా వచ్చి ఆయనను కౌగలించుకున్నాడు. చెయ్యిపట్టుకున్నాడు.

''ప్రేమనేది ప్రవాహం వంటిది. అదొక గొప్పవరం. అలాంటి ప్రేమపాశం మీవల్ల నేను పొందాను. స్కూలులో కిందపడి గాయం అయి రక్తం పోగొట్టుకున్న నాకు రెండు సీసాల రక్తం ఇచ్చి నన్ను రక్షించారు మీరు నాన్నా... నేను చదువుకోవాలనుకున్న ఐఐటీలో చేరడానికి అవసరమైన ర్యాంకు రావడానికి ట్యుటోరియల్ కాలేజీలో చేర్పించి ట్యూషన్ చెప్పించావు.

కష్టపడి నేను ఎంట్రన్సు పరీక్షలకు చదువుతున్నప్పుడు

## అగ్నిజ్వాలలు

నేటిపాయకులు...

బలహీనపు నులకమంచం

ఇరుకుల్లో

హీనులను పీల్చుకుతినే నల్లులు!

పగలు శాంతి కపోతాల్లా

పల్లిస్తారు సంక్షేమ సూత్రాలు

రాతిరికి పావురాలనే

ఫ్రైచేసుకు తింటారు!!

అవసరాలను తీర్చుకోడానికో...

అధికారం నిలుపుకోడానికో

మేకవన్నెపులుల్లా వుంటూ

ప్రజాప్రయోజన

ప్రకటనలు చేస్తారు

ప్రజలకోసమే సర్వస్వం అని

నాదస్వర సంగీతం వినిపిస్తారు!!!

వారి ఆంతరంగిక సమావేశాల్లో

ప్రజలు గొర్రెలని

పొయ్యిపై గిన్నెలో

పొంగే పాలపొంగులని

ఉపన్యాసాలు దంచుతుంటారు

ఎన్నికలు ఆసన్నమవుతున్నప్పుడు

ఈ ప్రజలే...

మేకవన్నె పులుల తోలుతీసి

డోలువాయించే

అగ్నిజ్వాలలని

తెలుసుకోరేం???

ఈవేమన

## దీపావళి శుభాకాంక్షలు



నా నోట్లో అన్నం ముద్దలు పెట్టి నోరు మడిచిన నాన్నవి... నాకోసం సుఖాన్ని బదులుకుని మళ్ళీ వివాహం చేసుకోకుండా నన్నే తన ప్రాణ సమానంగా పెంచిన మిమ్మల్నిక్కడ ఒక్కరినే వదిలేసి నేను అమెరికా ఎలా వెడతాననుకున్నారు నాన్నా...?''

''డెబ్బై సంవత్సరాల వయసైన నా అమూల్యమైన అపురూపమైన తండ్రిని ఆస్తమా, బిపి డయాబెటీసులతో అనాధగా శరణాలయం పాలుచేసి వదిలేసి నేను కోట్లు కోట్లు సంపాదించడానికి అమెరికా వెళ్ళాలా నాన్నా...? నాన్నా నా మనసుకు ఒకే బాధ. తండ్రికంటే అమెరికా వెళ్ళడమే ముఖ్యం అని నేను అనుకుంటానని మీరెలా అనుకోగలిగారు నాన్నా...?'' అని కొడుకు అడిగిన మాటలలో ధ్వనించిన బాధకు సుబ్బారావు కదిలిపోయాడు.

''లోకులు పలుకాకులు... వారన్న మాటలకు విలువిచ్చి తనీవిధంగా కొడుకుని, ఇంటిని వదిలి వచ్చుండకూడదని మనసులో అనుకున్న తండ్రి, ''పోనీలేరా బాబూ, జరిగిందేదో జరిగిపోయింది. ముందుదిది చెప్పు ... నేనిక్కడున్నానని ఎలా తెలుసుకోగలిగావురా నాన్నా...?''

''నాన్న... 'దేరీజ్ ఏ విల్ దేరీజ్ ఏవే' అన్న ఓ సామెత వుంది ఇంగ్లీషులో ఆ ప్రకారం తెలుసుకోవాలని అనుకోవాలే కానీ, తెలుసుకోవడం అంత కష్టం కాదు. ఎలా ఎలానో వెతికాను, విచారించాను. తెలుసుకున్నాను. ఇదిగో వచ్చేశాను! ఈ ఆవేశం పట్టుదల, ఎలాగైనా సాధించి తీరాలన్న దృఢసంకల్పం కూడా మీరు చెప్పిన పాఠాలే నాన్నా. రండి నాన్నా మనింటికి వెడదాము...!''

సుబ్బారావు వాత్సల్య పూరిత చూపులతో కొడుకునే రెప్పపాటు లేకుండా చూశారు. వివేకానందుడు చెప్పిన మాటలు ఆయన మనసులో ప్రతి ధ్వనించినయ్యి.

'నిజాయితీ, నిష్కల్మషం, నిస్వార్థం' ఈ మూడు గుణాలు ఎక్కడ ఎవరిలో వుంటయ్యో అలాంటి వారికి ఈ భూమి మీద కానీ ఆకాశలోకంలో కానీ అపజయం అన్నదే వుండదు. ఈ మూడు గుణాలతోపాటు నిర్మలమైన స్వచ్ఛమైన ప్రేమవాత్సల్యాలుకలసిన రూపమే 'హేమంత్...!' అనుకుని గర్వంగా పొంగిపోతున్నాడు సుబ్బారావు. ❖